విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 05, మార్చి 2025

మురుగు నీరే శరణ్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి గ్రామంలోని అడ్డవాగు సమీపంలో కౌలు రైతు నాగేశ్వర్రెడ్డి 16 ఎకరాల్లో మొక్కజొన్న, సజ్జ, పసుపు పంటలను సాగు చేశాడు. పొలంలో ఉన్న బోరునీరు అడుగంటిపోవడంతో చేతికొచ్చిన పంటలను కాపాడుకునేందుకు గ్రామంలో నుంచి వచ్చే మురుగు నీటిని నిలుపుకొని విద్యుత్ మోటార్ల ద్వారా పొలంలోకి పైపులు వేసి పారించుకుంటున్నాడు. మురుగు నీటిని మళ్లించుకునేందుకు రూ.20 వేలు దాకా ఖర్చు చేయాల్సి వచ్చిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

భూమి ఒకరిది.. పరిహారం మరొకరికి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం గుమ్మడాపురం మజారా శింగరాజుపల్లె గ్రామానికి చెందిన మూగి వెంకట రమణా రెడ్డి (ఎంవి రమణారెడ్డి) అను రైతుకు సంబందించిన సర్వే నెంబర్ 331 తరిభూమి (మాగాని) 0.13 సెంట్లు కల్వకుర్తి - నంద్యాల 167 కే జాతీయ రహదారిలో భూమి పోయింది. ప్రభుత్వం రూ.47,756 వేల పరిహారం చెల్లించేందుకు ఆవార్డు నోటీసు రైతుకు అందించింది. ప్రభుత్వం జనవరి 31 తేది నుంచి మొదటి విడతగా రైతులకు భూ నష్టపరిహారం వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తుంది. రైతు రమణారెడ్డి నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో 167కే భూసేకరణ కార్యాలయానికి వెళ్లి తన పొలం డబ్బులు రాలేదని, సంబంధిత అధికారులను కోరగా రెండవ విడతలో నీకు నీ పొలం డబ్బులు జమ అవుతాయని చెప్పడంతో వెనుతిరిగారు. అయితే మంగళవార ఈ నెల 4న శింగరాజుపల్లె గ్రామానికే చెందిన మారేడు ప్రమీలమ్మ భర్త యోహాను అనే వారు మీ పొలం డబ్బులు తన భార్య బ్యాంకు అకౌంట్‌కు జమ చేశారని, మీ డబ్బులు తమకెందుకు, తాము బ్యాంకు నుంచి తీసుకోచ్చామని చెప్పడంతో గ్రామస్థులు ఒక్కసారిగా అవాక్కుయ్యారు. రెడ్డి పొలం డబ్బులు దళిత మహిళ అకౌంట్‌కు వేయడ మేంటి, ఆయన పొలం పక్కన సైతం ప్రమీలమ్మ పొలం లేదే, సంబంధం లేని వారికీ భూమి పరిహారం డబ్బులు ఎలా బ్యాంకు అకౌంట్‌కు జమచేస్తారని, వారు బ్యాంకు నుంచి విడుదల చేసుకొని భాదిత రైతుకు నేరుగా ఎలా ఇస్తారని ప్రశ్నలు గుప్పించారు. ఇలా ఇంకెంత మంది రైతుల పరిహారం డబ్బులు చేతులు మార్చారో 167కే భూసేకరణ అధికారులకే తెలియాలి. జిల్లా కలెక్టర్ వెంటనే తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకొని మళ్ళీ ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని భాదిత రైతు రమణారెడ్డి కోరుతున్నారు.

జీవోలు రద్దు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-డోన్ : డ్రైవర్లపై భారీగా జరిమానాలు పెంచే జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య అన్నారు. ఏపీ ఆటో వర్కర్స్ అండ్ ఫెడరేషన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం స్థానిక పాత బస్టాండ్ నందు డోన్ నియోజకవర్గ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన నిరసన మరియు ధర్నానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అన్వర్, డోన్ నియోజకవర్గం ఏఐటీయూసీ కార్యదర్శి అబ్బాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అన్ని రంగాలను ప్రైవేటు వ్యక్తులకు దార దత్తం చేయడం, దానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా వత్తాసు పలకడం సరైనది కాదన్నారు. వాహన దారులపై భారీగా జరిమానాలు పెంచే జీవో నెంబర్ 21, 31ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నారాయణ, కాసిం, మధు, షాకీర్, మైకేల్,హనుమన్న, మస్తాన్, కొత్త బస్టాండ్ ఆటో డ్రైవర్లు, కెవిఎస్ స్టాండ్ ఆటో డ్రైవర్లు, తిమ్మాపురం ఆటో డ్రైవర్లు, చర్ల కొత్తూరు ఆటో డ్రైవర్లు, అంకుతాడు ఆటో డ్రైవర్లు, జలదుర్గం ఆటో డ్రైవర్లు, మాధవరం ఆటో డ్రైవర్లు,ధోన్ గవర్నమెంట్ హాస్పిటల్ ఆటో డ్రైవర్లు తదితర గ్రామీణ, పట్టణ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - నందికొట్కూరు: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చెయ్యకుండా తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి.రఘురాం మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని పగిడ్యాల మండల కేంద్రంలో ఏపి ఆటో డ్రైవర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఆటో డ్రైవర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలముందు కూటమి ప్రభుత్వం అధికారం రాగానే ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తానని చెప్పినప్పటికి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 9మాసములు అయితున్నప్పటికి ఆటోకార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం చాలా విచారకర మన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రమేష్, దుబ్బన్న, వినోద్, రహిమాన్, శాలు, గిరి పాల్గొన్నారు.

ఆసుపత్రికి వీల్‌చైర్ విరాళం

విశాలాంధ్ర - వెలుగోడు: శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు అమీర్ అలీఖాన్ అమ్మ జ్ఞాపకార్థం మంగళవారం వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ల కోసం అవసరమయ్యే వీల్ చైర్, వాకరు లను విరాళంగా ఇవ్వడం జరిగింది. టిడిపి నాయకులు డాక్టర్ బి.జాకీర్ హుస్సేన్, గొల్ల ఆంజనేయులు, వార్డ్ ఇంచార్జ్ రాము, వైద్యులు అక్రమ్ బాష, సులోచన, సిబ్బంది ఇంతియాజ్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని కోరుతూ నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ నగర్ నందు ఆటో కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వాహనమిత్ర కింద ప్రతి ఒక్క ఆటో డ్రైవర్‌కి రు.15 వేలు వెంటనే ఇవ్వాలన్నారు. ఇన్సూరెన్స్ ధరలను తగ్గించి. ప్రమాదావశత్తు జరిగే ప్రమాదాలలో ఆటో డ్రైవర్ మృతి చెందితే రూ.10 లక్షల ప్రకటించాలన్నారు. ఆటో డ్రైవర్లపై పోలీసు, ఆర్టీవో వేధింపులు వెంటనే ఆపాలని కోరుతూ నిరసన తెలుపడం జరిగిందని వారు తెలిపారు.

ఘనంగా ఆంజనేయస్వామి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ప్యాపిలి: పట్టణానికి చెందిన 44వ నంబరు జాతీయ రహదారి రోడ్డు ప్రక్కన ఎస్‌కేటి ట్రాన్స్‌పోర్టు యాజమాన్యం సమక్షంలో ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామివారికి ప్రత్యేక వేద పండితులచే పూజలు నిర్వహించారు. బుధవారం ఆలయంలో స్వాముల వారికి సీతారాముల కళ్యాణం ప్రత్యేక వేద పండితులచే నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎస్‌కేటి ట్రాన్స్‌పోర్టు సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకోవాలని ఎస్‌కేటి ట్రాన్స్‌పోర్టు యాజమాన్యం సభ్యులు వారు కోరారు.

సర్వేలు త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - వెలుగోడు: మండలంలోని అన్ని సచివాలయ సిబ్బంది సర్వేలన్నిటిని త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఎంపీడీవో మండలంలోని మోత్కూరు, బోయ రేవుల, గుంతకందాల, అబ్దుల్లాపురం గ్రామాలలోని సచివాలయాలను విజిట్ చేయడం జరిగినది. వర్క్ ఫ్రం హెూం బిఫోర్ సర్వే, ఎంఎస్ఎంఈ సర్వే, చైల్డ్ కేర్ సర్వే, మిగిలిన అన్ని సర్వేలను తనిఖీ చేయడం జరిగింది. సచివాలయం సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏవో నరసింహారెడ్డి, ఈఓఆర్డి మురారి, కార్యదర్శి నాగరాజు వీఆర్వోలు జబివుల్లా, సుగుణాకర్, మా బాష, కార్యదర్శులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జోసెఫ్ స్కూల్‌కు బంగారు, రజక పతకాలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: నల్గొండ జిల్లాలో అంతర్ రాష్ట్ర షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించిన సంగతి అందరికి తెలిసిందే అయితే మండల కేంద్రమైన కోవెలకుంట్ల సెయింట్ జోసెఫ్ పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు నాగ ఉదయ్, అనీఫ్ ప్రణయ్,నిఖిల్ జూనియర్ విభాగంలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించడంతో బంగారు పతకం రజక పథకం తో పాటు ప్రశంసా పత్రాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గీతా మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని స్పోర్ట్స్ కోటాలలో ఉద్యోగం సాధించాలని ఆమె విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ హర్ష, ఓబులేసు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు బోల్తా..

- అదుపుతప్పి పొలం గుంతలో పల్టీ
- 14 మంది ప్రయాణికులకు గాయాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కలవటాల గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పక్కనున్న పొలం గుంతలోకి ఆర్టీసీ బస్సు ప్రమాదవ శాత్తు అదుపుతప్పి మంగళవారం బోల్తా పడింది. బస్సులో 34 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ప్రమాద సంఘటనలో 14 మంది ప్రయాణికులతో పాటు డ్రైవర్, కండక్టర్లు గాయపడగా మిగిలిన వారు క్షేమంగా బయటపడ్డారు. ఒక్కసారిగా బస్సు అదుపు తప్పి, పొలం గుంతలో బోల్తాపడడంతో ప్రయాణికులు తీవ్ర భయందోళన చెందారు. జమ్మలమడుగు ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు తాడపత్రికి వెళుతుండగా మార్గమధ్యలో కలవటాల గ్రామ సమీపంలో ప్రమాద సంఘటన చోటుచేసుకుంది. బస్సు డ్రైవర్ సెల్‌ఫోన్లో మాట్లాడుతూ నడపడంతోనే అదుపుతప్పి పొలంలో బోల్తా పడిందని ప్రయాణికుల ఆరోపిస్తున్నారు. ప్రమాదానికి ముందే సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న బస్సు డ్రైవర్‌ను ప్రయాణికులు హెచ్చరించినా పట్టించుకోలేదని, హెచ్చరించిన ప్రయాణికులపైనే డ్రైవర్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. పది అడుగుల లోతులో ఉన్న పొలంలో బస్సు అదుపుతప్పి పడడంతో జమ్మలమడుగు మండలం మొరగుడికి చెందిన వెంకట లక్షమ్మ, గొల్లపల్లి ఉప్పలపాడుకి చెందిన రామలక్ష్మమ్మ, నందిపాడుకు చెందిన దస్తగిరమ్మ, కలవటానికి చెందిన లక్ష్మమ్మ, జమ్మలమడుగు చెందిన శివశంకర్, అవుకు ఉపాధి హామీ కార్యాలయంలో పనిచేస్తున్న రాగిణి, బస్సు డ్రైవర్ ఎస్ఎం బాష, కండక్టర్ జీవన్ కుమార్ తదితరులు గాయపడ్డారు. వీరిలో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న సిఐ రమేష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని 108 అంబులెన్స్‌తో పాటు రాంకో అంబులెన్స్, పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో కొలిమిగుండ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆటో కార్మికులపై వేధింపులను ఆపాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఆటోలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికుల కడుపు కొట్టొద్దని, రవాణా అధికారులు వేధింపుల ఆపాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వడ్డే మహేష్, ఆటో యూనియన్ కార్యదర్శి కంభగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రధాన రహదారిపై వారి ఆధ్వర్యంలో ఆటో కార్మికులునిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 21,31 పేర్లతో ఆటోలపై అధికారులు దాడులు చేస్తూ భారీ జరిమానా విధిస్తు ఆటో డ్రైవర్‌లను వేధిస్తున్నారన్నారు. ఆటో కార్మికులకు గుదిబండగా మారిన రెండు జీవోలను వెంటనే రద్దు చేయాలన్నారు. ఎన్నికల్లో ఆటో కార్మికులకు,వాహనదారులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం డ్రైవర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న జీవోలను వెంటనే రద్దు చేయాలన్నారు. నిరసన ర్యాలీలో మెకానిక్ చంటి శ్రీరంగా వడ్డే రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన మాండ్ర

విశాలాంధ్ర - నందికొట్కూరు: మండల పరిధిలోని బిజిన వేముల గ్రామంలో శ్రీశ్రీ గణపతి సహిత శ్రీలక్ష్మీ సత్యనారాయణ స్వామి, శ్రీ సీతా లక్ష్మణ హనుమ సమేత,శ్రీ రామ చంద్రస్వామి, హనుమత్ ధ్వజ, వృషభ ధ్వజ, ఆలయ శిఖర సహిత, శ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీరాధా కృష్ణ, వీరబ్రహ్మేంద్ర స్వాముల ప్రతిష్ఠా మహెూత్సవ సందర్భంగా మంగళవారం అంతర్జాతీయ పెద్ద బండలాగుడు పోటీలకు నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ రవి యాదవ్‌తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మిడ్తూర్ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నందికొట్కూరు పట్టణ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, కాగుల శంకర్, దేవాలయ కమిటీ సభ్యులు, గణేష్ యూత్, గ్రామప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

డయేరియా బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : పట్టణంలో కలుసిత నీరు త్రాగి మృతి చెందిన కుటుంబాలను, ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పరామర్శించారు. ఆత్మకూరు పట్టణంలోని ఐదవ వార్డు, 9వ వార్డు లలో మృతి చెందిన రహంతుల్లా, బసిరున్ బీ, రామచంద్రుడు నాయక్ కుటుంబాలను పరామర్శించిన శిల్పా చక్రపాణి రెడ్డి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మునిసిపాలిటీ అందించే నీరు, బోర్ల ద్వారా ఇంటింటికి కుళాయిల ద్వారా వచ్చే నీరు కలుషితం కావడం వల్లే డయేరియా విస్తరించిందని మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డికి స్థానికులు మొరపెట్టుకున్నారు. వారి మాటలను ఓపికగా విన్న శిల్పా చక్రపాణి రెడ్డి డయేరియా వల్ల మృతి చెందిన కుటుంబాలకు రూ.25 లక్షలు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి రూ 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీశైలం నియోజకవర్గం ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలల పని వేళలు మార్పు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రంజాన్ మాసంలో రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలలకు పని వేళల మార్పు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం గత నెలాఖరులోనే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఈ నెల 3 తేదీ నుంచి 30 తేదీ వరకు ఉర్దూ విద్యాబోధన పాఠశాలల పని వేళలను మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, తదితర సంస్థల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మార్పు చేశామన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, ఉర్దూ మీడియం సమాంతర విభాగం, ఉర్దూ మీడియం డైట్ కళాశాలలకు పనివేళల్ల మార్పు వర్తిస్తుందని తెలిపారు.

బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మున్సిపాలిటీని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత ప్లస్ నగరంగా తీర్చిదిద్దుదామని కమిషనర్ కిషోర్ అన్నారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయం నందు కమిష నర్ కిషోర్ మాట్లాడుతూ లిటపెన్ డెఫికేషన్ ప్లస్ తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు. పుర పాలక సంఘం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, పట్టణంలోని అందరూ స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు ప్రజలలో విస్తృతంగా అవగాహన కలిగించి పట్టణాన్ని మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల నుండి ఏవైనా సలహాలు, సూచనలు లేదా అభ్యంతరాలు ఉంటే 15 రోజుల లోపల రాత పూర్వకంగా పురపాలక సంఘం కార్యాలయము నందు సమర్పిస్తే వాటిని అన్నింటినీ పరిగణనలోనికి తీసుకుంటామన్నారు. ప్రజలందరూ కృషితో ఆళ్లగడ్డ పురపాలక సంఘంను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా చేయుటకు ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు.

జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యాన్ని నివారించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా నిర్ణీత కాల వ్యవధిలోగా అందచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జనన మరణ పత్రాల జారీపై ఇంటర్ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్ఓ డా.వెంకట రమణ, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ జిలాని, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డిపిఓ జమీవుల్లా, స్టాటిస్టికల్ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యాన్ని నివారించి నిర్ణీత కాల వ్యవధిలోగా అందజేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిడ్డ పుట్టిన తర్వాత 21 రోజుల వ్యవధిలోపు డెలివరీ అయిన ఆసుపత్రిలోనే మెడికల్ ఆఫీసర్ నుండి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో డెలివరీ అయిన కేసులు గ్యాప్ లేకుండా నిర్ణీత సమయంలోగా అప్లోడ్ చేసినందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను సూచించారు. గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీలతో హెూమ్ డెలివరీలు, రిజిస్ట్రేషన్ నమోదులపై సమగ్ర సర్వే నిర్వహించి అప్డేట్ చేయాలని కలెక్టర్ డిపిఓను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఫారాలను ఆయా సచివాలయాల సెక్రటరీలకు స్వాధీనం చేయాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి జనన, మరణ రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల జారీపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. జనన, మరణ రికార్డులు సంబంధిత కార్యాలయాల్లో ఉండడంతో పాటు సచివాలయాల్లో అందు బాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు డిస్ప్లే బోర్డులను ముఖ్య కూడలి ప్రదేశాలు, ప్రధాన కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు.

వంద రూపాయలకే మటన్ హాలీం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వంద రూపాయలకే నాణ్యమయిన మటన్ హాలీం అందిస్తున్నామని ఎన్టీఆర్ షాపింగ్ కాంప్లెక్స్-1 కబాబ్ నిర్వాహకులు ఫయాజ్ పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు-1 కబాబ్ నిర్వాహకులు ఫయాజ్ మాట్లాడుతూ నాణ్యమైన మటన్‌తో తయారుచేసిన హాలీంను పేద, మధ్యతరగతి ప్రజలు కూడా తినాలనే సద్దుదేశంతో వంద రూపాయలకే అందిస్తున్నామని ఫయాజ్ తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ముస్లిం సోదరులకు ఇది ఎంతో బలవర్ధకమైన ఆహారమని అన్నారు. నంద్యాల పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు మటన్ హాలీమ్‌ను తిని అశ్వాదించాలని ఆయన కోరారు. నాణ్యమైన మటన్‌తో పాటు స్వచ్ఛమైన నెయ్యితో ఈ హాలీం తయారు చేయడం జరుగుతుందని, తామే సొంతంగా గత పది సంవత్సరాలుగా ఈ మటన్ హాలీంను తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముస్లిం సోదరులతో పాటు పట్టణ ప్రజలు ఒకసారి హాలీంను సందర్శించి, రుచి చూడాలని ఆయన కోరారు.

ప్రతి రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : పొలము ఉన్న ప్రతి రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సంచాలకులు రైతులకు తెలిపారు. మంగళవారం మండలంలోని ఎర్రగూడూరు, ఇస్కాల గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పణీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయులు పాల్గొన్నారు. ముందుగా కంది పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గా చరణ్, గ్రామ వ్యవసాయ సహాయకులు సాజిద్ బాష, గోవర్ధన్ ఆచారి, రైతులు పాల్గొనడం జరిగింది.

ప్రథమ బహుమతి సాధించిన మాస్టర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈ నెల ఒకటి, రెండు తేదీలలో విశాఖపట్నం నగర పరిధి లోని పెద్ద గంట్యాడ ఏరియాలో జరిగిన బెంచ్ ప్రెస్ ఏడవ రాష్ట్ర స్థాయి పోటీలలో మాస్టర్ స్కూల్ విద్యార్థి జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి, గోల్డ్ మెడల్ పొందడం జరిగిందని, రాష్ట్రస్థాయి నాలుగవ డెడ్లిఫ్ట్ పోటీలలో మూడవ బహుమతి పొంది బ్రాంజ్ మెడల్ అందుకున్నారని మాస్టర్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో హలీమా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పలు జిల్లాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరు కావడం జరిగిందని, మొట్టమొదటిసారి పాల్గొన్న మా విద్యార్థి ఒకేసారి రెండు బహుమతులు గెలుచుకోవడం చాలా ఆనందకరమని తెలిపారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - చాగలమర్రి: పంటల సాగులో అధిక దిగుబడులు పొందాలంటే నాణ్యమైన విత్తనాలతోపాటు మేలైన యాజమాన్య పద్ధతులు, సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ తెలిపారు. మండలంలోని పెద్దవంగలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వరి, సజ్జ పంటలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. తదుపరి హరిక్రిష్ణ అను రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను తను పాటించు సాగు పద్ధతులు,అనుభవాలను రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్కూల్‌లో ఊబకాయం దినోత్సవం

విశాలాంధ్ర - నందికొట్కూరు: మిడుతూరు మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ హైస్కూల్ నందు పాఠశాల ప్రిన్సిపల్ శివ కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఊబకాయం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. తిరుపతి శిశురోగ నిపుణుడు మరియు ఎంఈఓ శ్రీనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.తిరుపతి ఊబకాయం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించి, పిల్లలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సరైన ఆహారం, వ్యాయామం, క్రమశిక్షణ ఎంత ముఖ్యమో వివరించారు. ఇంటి భోజనం ముద్దు బయట భోజనం వద్దన్నారు. ఈ కార్యక్రమంలో మూర్తుజావలి, చంద్ర, ఇతర ఉపాధ్యాయ వర్గం, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటు సారా బెల్లం ఊట ధ్వంసం..

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధ్వర్యములో వారి సిబ్బంధితో కలిసి ఆత్మకూర్ మండల పరిధిలో సిద్దపల్లె గ్రామం శివారులోని అటవీ ప్రాంతములో నాటు సారా కి సిద్ధమ్ చేసిన మొత్తం 700 వందల లీటర్ల బెల్లం ఊటను, ధ్వంసము చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. తదుపరి నాగలూటి గూడెం నందు నవోదయం 2.0 భాగంగా నాటు సారా సేవించడం వలన ఆరోగ్యముపై కలిగే దుష్ప్రభావాలు, సారా నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమం జరుపడమైందన్నారు. నాటు సారా అమ్మే నలుగురు పాత ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయడము జరిగింద న్నారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారీ, అమ్మకాలకు పాల్పడినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అనుమతుల్లేని డయాగ్నోస్టిక్ సెంటర్లను సీజ్ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రభుత్వ అనుమతి లేకుండా కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు నడుపుతున్న డయాగ్నొస్టిక్ సెంటర్లను సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ ధర్నా న ఉద్దేశించి కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో చాలామంది ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అర్హత లేనటువంటి వ్యక్తులు డయాగ్నొస్టిక్ సెంటర్లను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వీటి పైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి పలుమార్లు , జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. వైద్యాధికారులు, జిల్లా కలెక్టర్లు మారిపోతున్నారు తప్ప అనుమతి లేని డయాగ్నొస్టిక్ సెంటర్ లపై చర్యలు తీసుకోలేకపోవడంతో వాటి యాజమాన్యాలు మరింత రెచ్చిపోతున్నారన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రవేశించి అమాయక ప్రజలు వార్డు నుండి బెడ్ శాంపిల్ తీసుకొని కనబడితే చాలు మాయమాటలు చెప్పి వారి ల్యాబ్ లోకి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ డబ్బులు దండుకుంటున్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ అనుమతి లేకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డయాగ్నొస్టిక్ సెంటర్లను వెంటనే సీజ్ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు. దయాగ్నస్టిక్ సెంటర్స్ విచ్చలవిడిగా ఫీజులు దోపిడి చేస్తున్నాయని అలాంటి వాటిలో ఫీజుల అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, కృష్ణ, శ్రీకాంత్, అఖిల్, సూర్య మధు, శ్రీను, శివుడు, ప్రభాకర్, బద్రి, శివ, శివాజీ, రాజశేఖర్, సయ్యద్, హసన్ పాల్గొన్నారు.

భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారించాలి

విశాలాంధ్ర - ఆదోని : సమాజంలో లింగ అసమానతలకు కారణమవుతున్న భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారించేందుకు కృషిచేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పిలుపునిచ్చారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ పీసీ పీఎన్డీటీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సబ్ కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో భృణ హత్యలు నివారించడం పీసీ పీఎన్డీటీ చట్టంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం డివిజన్ లోని స్కానింగ్ నిర్వాహకులు, ప్రైవేట్, ప్రభుత్వ వైద్య అధికారులకు, సంబంధిత అధికారులతో, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆలోచనా విధానం లో మార్పులు తీసుకురావడం ద్వారానే భ్రూణ హత్యలను నివారించగలమన్నారు. రానున్న రోజుల్లో గర్భస్థ శిశువులపై లింగ వివక్షకు వ్యతిరేకంగా, పీసీ పీఎన్డీటీ చట్టంపై అవగాహన కలిగించాలని నిర్ణయించారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నిబంధనలు ఉల్లంగించిన వారిపై రూ.50 వేలు జరిమానా, మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుం దన్నారు. అనంతరం డిఎస్పి హేమలత మాట్లాడుతూ భ్రూణ హత్య అనేది సమాజానికి కలిగే తీవ్ర అనర్థం మాత్రమే కాకుండా, చట్టపరంగా నేరమని, గర్భంలో ఉండగానే లింగ నిర్ధారణ చేసి, ఆడ శిశువులను నిర్దాక్షిణ్యం గా హత్య చేయడం మన సమాజం ఎదుట ఉన్న సవాలుగా మారిందన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి హేమలత, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ సత్యవతి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, డెమో అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ డెమో అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మానిటరింగ్ కన్సల్టెంట్ అధికారి సుమలత, సిడిపిఓ సఫర్ నిషా బేగం, ఉమ మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు రాసేందుకు ఆటోలే దిక్కు

విశాలాంధ్ర - హెరాళగుంద: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సకాలంలో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఆటోలు ఆశ్రయించి ప్రయాణిస్తున్నారు. సులువాయి నుండి హెలగుండ ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో జరిగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు విద్యార్థులు రోజు రూ.40 చెల్లించి ఆటోలో ప్రయాణిస్తున్నారు. సకాలంలో బస్సు నడిపితే డబ్బు చెల్లించి ఆటోలో ప్రయాణించే వారు కామని విద్యార్థులు పేర్కొన్నారు. మండుటెండల్లో విద్యార్థులు ప్రాణాన్ని లెక్కచేయకుండా ఆటోల్లో ప్రయాణం చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ ఉదయం పూట బస్సు లేకపోవడంతో రోజు రాను పోను రూ.40 ఆటో యజమానికి చెల్లించి పరీక్షలకు హాజరవుతున్నామని అన్నారు. డిపో మేనేజర్ చర్యలు తీసుకుని పరీక్షల కాలం ముగిసేంతవరకు విద్యార్థులకు అనుకూలంగా బస్సులు నడపాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఆటోలు ప్రమాదానికి గురయితే విద్యార్థుల భవిష్యత్తును ఎవరు కాపాడుతారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఎం.కారన్న, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెద్ద ఈరన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని దూదేకొండ, కనకదిన్నె, కోతి రాళ్ల గ్రామాల్లో రైతులను కలుసుకొని ఏపీ రైతు సంఘం సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టం తీసుకురావాలన్నారు. గ్రామాల్లో వలసల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై ఏపీ రైతు సంఘం చేపట్టే ఉద్యమాల లో పార్టీలకతీతంగా రైతులు కలిసి రావాలన్నారు.

రైతు సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు : పెద్దటేకూరు గ్రామంలో రైతు సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కె.జగన్నాథం మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముక అయితే వ్యవసాయమే దేశానికి శ్వాస అన్నారు. రైతు లేనిదే తిండి లేదని, రైతులు పండించిన పంటలకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదన్నారు. నకిలీ మందుల విత్తనాలు అమ్మేవారు ఎక్కువయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు పెద్దటేకూరు పుల్లన్న, దొడ్డిపాడు మహమ్మద్, పందిపాడు హేమంత్ కుమార్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులపై దాడులు ఆపాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ఆటో కార్మికులపై ఆర్టీవో అధికారుల దాడులు ఆపాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల మండపం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల పాలిట శాపంగా ఉన్న జీవో నెంబర్ 21,31 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన వాహన చట్టాల పేరుతో ఆటో కార్మికులపై దాడులు చేసి భారీ జరిమానాలు విధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆటో డ్రైవర్స్, మోటర్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టి కంటయ్య, రంగన్న, ఆటో యూనియన్ నాయకులు రాజప్ప, అక్రమ్ బాష, రమేష్, రాజు, చంద్రశేఖర్ రెడ్డి, రవి, ఉచ్చన్న, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లార్తిలో అనాథులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-హెరాళగుంద: ఎల్లార్తిలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే వీరుపాక్షి జన్మదినం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన సందర్భంగాఎల్లార్తి హాజరత్ షేక్షవలి సాహెబ్ హజరత్ షాషా వలి సాహెబ్ దర్గా దగ్గర ఉన్న అనాథలకు, వృద్యాలకు పండ్లు, బ్రేడ్లు, అన్నదానం ఏర్పాటు చేశారు. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు యస్ కె గిరి మాట్లాడుతూ ఆలూరు ఎమ్మెల్యే ఎప్పుడు నియోజకవర్గంలో ప్రజలు సమ స్యలు కోసం రైతులు అన్ని వర్గాలు కోసం నిరంతరం పోరుడుతున్నారన్నారు. దాదావలి, సద్దాం, రామకృష్ణ, ముత్తుజయ, శేషి పాల్గొన్నారు.

మౌజన్ సుభాన్ సాబ్ మృతి



విశాలాంధ్ర - హెూళగుంద: హెూళగుంద శాలి మసీదులో గత 60ఏళ్ల నుండి మస్జిదే మొహమ్మదియా (శాలి మసీద్)లో ఇమామ్, మౌజన్‌గా పని చేస్తున్న కోకిల తోట సుబాన్ సాబ్ (94) సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. మాజీ ముతవల్లి శాలి షేక్షావలి మాట్లాడుతూ మౌజాన్ సుభాన్ సాబ్ ఎన్నో ఏళ్లుగా మసీదులో ఇమామ్ గా, మౌజన్ గ, నమాజులు, ప్రార్థనలు తో పాటు ఎన్నో దైవ పనులుచేశారని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారనీ అన్నారు. తన తండ్రి వారసత్వాన్ని పురస్కరించుకొని యుక్త వయసులోనే మసీదులో సేవలు చేస్తూ ప్రజా మండల్ పొందారని అన్నారు. ఎందరో పిల్లలకు, బాల బాలికలకు, మహిళలకు ఉర్దూ, అరబ్బీ, కురాన్ చదువులు నేర్పించాలని అలాగే పెండ్లి లనికా నామాలు, మౌతల నమాజులు, ఉరుసు జియారత్ కార్యక్రమాలను కొనసాగించారని అన్నారు. వయోవృద్ధుడైనప్పటికీ మృతుడు సుభాన్ సాబ్ రాజా నగర్, ఈ బి సి కాలనీ, సాయిబన్న దర్గా కాలనీ ఇతర కాలనీలో ఇంటింట తిరిగి చదువులు నేర్పించి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. మౌజన్ సాబ్ మృతి పట్ల ముతవల్లి శాలి ఫక్రుద్దీన్ సాబ్, ముస్లిం పెద్దలు శాలి మచ్చేవలి సాబ్, శాలి మస్తాన్, టీచర్ ప్రక్రుద్దిన్, బీటీ వలి, హరివాణం హబీబుల్లా, శాలి ఫజల్ సాబ్‌లు మృతుడికుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారీ సంఖ్యలో బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు

మరిన్ని వార్తలు E-PAPERలో..

వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వేకు సహకరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : రాష్ట్ర ముఖ్యమంత్రివ నారా చంద్రబాబు ఆదేశాల అనుసరించి పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రతి సచివాలయం పరిధిలో వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వే ప్రారంభమైనదని, దీనికి నగర ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.రవీంద్ర బాబు కోరారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో 2,73,576 మంది వర్క్ ఫ్రమ్ హెూమ్ చేస్తున్నట్లు తెలిపారు. వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వేకు వచ్చే సచివాలయ ఉద్యోగస్థులకు సహకరించాలని కోరారు. 18 -50 సంవత్సరాల వయో పరిమితి ఉండి, నిరుద్యోగులుగా ఉన్నవారు అర్హులని తెలిపారు. ప్రతి ఒక్కరు వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వేకు సహకరించాలని కమిషనర్ విన్నవించారు.

రెండు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: మండల పరిధిలోని చిట్యాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని చిట్యాల పెద్దొడ్డి గ్రామాలకు త్రీఫేస్ కరెంట్‌కు నేటి నుంచి అంతరాయం ఏర్పడుతున్నట్లు విద్యుత్ ఏఈ మద్దిలేటి తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాల, పెద్దొడ్డి గ్రామాల్లో ఆర్‌డిఎస్ఎస్ కరెంటు పని ఉండడంతో త్రీఫేస్ కరెంటు ఉండదన్నారు. ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రామాల్లో కరెంటు ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత సాయంకాలం 6 గంటల వరకు గ్రామాల్లో త్రీఫేస్ కరెంటు ఉండదని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఆర్డీఎస్ఎస్ పనులు దాదాపు 15 రోజులపాటు ఉంటాయన్నారు. గ్రామంలో డ్యామేజ్ అయిన ఫోలు ఏవైనా ఉంటే తొలగించి వాటి స్థానంలో కొత్త హెూల్స్ వేస్తారని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని రెండు గ్రామాల ప్రజలు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

రైతులను మోసం చేయడం మానుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: సోలార్ పవర్ ప్లాంట్ అంటూ రైతులను మోసం చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తికొండ మండలంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు భూములు ఇవ్వాలని, సంబంధిత కంపెనీ ప్రతినిధులు, రైతులను మోసం చేయాలని చూస్తున్నారని, రైతులు కంపెనీ ప్రలోభాలకు గురి కావద్దన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తాం అన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా చెరువులకు నీళ్లు నింపి, 85 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నారు.

అందరి కృషి ఫలితమే క్లస్టర్ యూనివర్సిటీ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: అందరి కృషి ఫలితమే క్లస్టర్ యూనివర్సిటీ అభివృద్ధి అని వీసి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. మంగళవారం వీసీ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ అభివృద్ధిలో మొదటి యూనివర్సిటీగా తాను భాగస్వామి కావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తానన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలోనే కాక దేశంలోనే ఒక ప్రముఖ విశ్వ విద్యాలయంగా భవిష్యత్తులో వెలుగొందుతుందని, ఇక్కడ చదివిన ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ డిగ్రీ కాలేజీల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ బి.ఆర్. ప్రసాద్ రెడ్డి, డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ దేవికారాణి, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గాదిలింగప్ప తాతకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-హెరాళగుంద: గూల్యం గాది లింగేశ్వర స్వామి రథోత్సవ సందర్భంగా కోకిల తోటలో మంగళవారం గాదలింగ ప్పా తాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు అలాగే ఆలయ ఆవరణంలో గుల్యం గాదిలింగప్ప తాత రథోత్సవాన్నికి వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. స్థానిక వర బసవేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. మండలం నుండి భ క్తులు గాదలింగప్ప రథోత్సవానికి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

ఇంటర్ పరీక్షల్లో ఏడుగురు డిబార్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు దరఖాస్తు 24,640 గాను పరీక్షలకు 23,979 హాజరయ్యారని ఆర్ఐఓ గురువయ్య శెట్టి మంగళవారం తెలిపారు. మాల్ ప్రాక్టీస్ పాల్పడుతూ ఏడుగురు బుక్ అయినట్లు తెలిపారు.

బీసీవై పార్టీ సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హెరాళగుంద: బిసివై పార్టీ యువత కోసం రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నూతన కమిటీలను నిర్వహించడానికై ఈ నెల 6వ తేదీన విజయవాడలోని ఎన్టీఆర్ కాలనీ ఎన్‌హెచ్ 16 సర్వీస్ రోడ్డు నందు పార్టీ బలోపేతం చేయడానికి, రాష్ట్రంలో వున్న ఎక్కువ శాతం బిసీల అభివృద్ధి కోసం రానున్న రోజుల్లో బిసీలు ముఖ్యమంత్రి కావాలని గొప్ప ధృఢ సంకల్పంతో బిసి నాయకుడు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సమావేశాన్నీ ఏర్పాటు చేశామని బీసీవై నాయకుడు ఎల్లార్తి అర్జున్ తెలిపారు. జిల్లా నుంచి ఎక్కువ శాతం యువకులందరూ జరగబోయే సమావేశంలో పాల్గొని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బిసివై పార్టీ నుంచి బాధ్యతలను తీసుకుని యువకులంతా నాయకులుగా ఎదగాలని తెలిపారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కార్యాలయంలో అన్ని గదులను సందర్శించి, రికార్డు రూమును పరిశీలించారు. తాసిల్దార్ కార్యాలయంలో అధికారులను వీఆర్వోలను సమస్యలపై అడిగి తెలుసు కున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రతి రైతుకు త్వరగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష, తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మను వీఆర్వోలు సర్వేలు సిబ్బంది గురించి అడిగి తెలుసు కున్నారు. జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తెలిపారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఎక్కువ సంఖ్యలో ఉపాధి కల్పించాలని డ్వామా పిడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని అల్లు గుండు గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి, ఉపాధి కూలీలతో మాట్లాడుతూ రోజు వారి కూలీగా ఎంతపడుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్ల శ్రీవాణి, డ్వామా పిడి వెంకటరమణయ్య, ఆర్డీవో సందీప్ కుమార్, తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, డిప్యూటీ తహశీల్దార్ గురుస్వామి రెడ్డి, ఎంపీడీవో సుహాసిని అమ్మ, సర్వేర్ హేమంత్ రెడ్డి, ఏపీఓ లక్ష్మన్న, ఆర్ఐ మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆటో కార్మికులకు పిఎఫ్ ,ఈఎస్ఐ కూడిన.సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. మంగళవారం ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు రాము అధ్యక్షత ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా మునెప్ప ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చి తొమ్మిది మాసాలు అయినప్పటికీ ఆటో కార్మికుల సమస్యలు పట్టించకపోవడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని కోరారు. ఆటో కార్మికులకు ఆటో కాలనీ ఏర్పాటు చేసి సొంత ఇల్లు నిర్మించి వారి పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో కార్మికులకు వాహన మిత్ర ద్వారా 15,000. వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని వాహనాలపై పెండింగ్లో ఉన్న ఆర్టీవో. ట్రాఫిక్ పోలీసుల ఈ చలానా రద్దు చేయాలన్నారు. ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు బి.వెంకటేష్, జి.చంద్రశేఖర్, డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు, ఆటో వర్కర్ జిల్లా అధ్యక్షులు మధు, ఆటో నగర కార్యదర్శి ఆర్ కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి,నాగరాజ్, జయరాం రెడ్డి, నల్లన్న ,కృష్ణ, కృష్ణ నాయక్, కొండల్, మధు, రేణుక తదితరులు ఉన్నారు.

15న జరిగే రైతు సదస్సులు జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - నందవరం : మార్చి 15న కర్నూలు జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపాన్న గౌడ్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని మార్చి ఒకటో తేదీ నుండి 11వ తేదీ వరకు గ్రామాలల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 15, 16, 17 తేదీలలో ఏఐకేఎస్ జాతీయ మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు, అందుకు కర్నూలులో మార్చి 15 రైతు సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే వ్యవసాయం సంక్షోభంలో పడి రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల భారం పెరిగి, ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఏమాత్రం ఆదుకోకుండా విఫలం చెందారన్నారు. జాతీయ మహాసభల సందర్భంగా రైతులందరిని చైతన్యం చేసి, రైతాంగ సమస్యల కోసం పోరాటాలు చేసే విధంగా ఉత్తేజపరచి, భవిష్యత్తులో బలమైన రైతు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. 5 జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు ఆర్డీఎస్, గుండ్రేవుల, వేదవతి, హంద్రీనీవా పంట కాలువ నిర్మాణం, డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయడం, 90శాతం సబ్సిడీకే ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గాలెప్ప, పంపయ్య, రామన్న, సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, రైతు సంఘం నాయకులు శాంతన్న, ముని, మన్సూర్ రైతులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర - ఓర్వకల్లు : స్థానిక ఓర్వకల్లు మండల కేంద్రంలో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మౌలిక సదుపాయలు ఏర్పాటు చేయాలాని విద్యార్థి సంఘల నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆర్విఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్ర నాథ్, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఏపీఎస్ఎఫ్ అధ్యక్షుడు నాగ సురేంద్రలు మాట్లడుతు ఓర్వకల్లు మండల కేంద్రంను రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమ హబ్‌గా ఓర్వకల్లును ప్రకటించిన తర్వాత ప్రభుత్వ, ప్రవేట్ భూములకు రెక్కలు రావడం జరిగింది. చుట్టుపక్కల నుంచి వచ్చే ప్రజలు తమ భూములను, ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వస్తున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన చలానా అదేవిధంగా ఈసీ,నఖలు, అడంగల్,వంటి పత్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత చలానా విదించిందో ఆ తుది పట్టికను ఆఫీస్ బయట నోటీసు బోర్డులో ఎంట్రీ చేసి ప్రజలకు అవగాహన కలిగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు రాము, వేంకటేష్, నాయక్, సద్దాం బాషా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మాజీ ఉపాధ్యక్షుడిపై పరుగు నష్టం దావా

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: ఇటీవల ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ వినిహెచ్ వెంగల్ రెడ్డిపై జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ పసలేని ఆరోపణలను చేస్తున్నారని,అవసరమైతే ఆయనపై పరువు నష్టం దావా వేస్తామని ఉద్యోగ సంఘాల నాయకులు హెచ్చరించారు. మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు, రికార్డులు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎంసీ కాశన్న,ఎం రామ కృష్ణ, వ్యవసాయ శాఖ ఉద్యోగుల సర్వీస్ సంఘం జిల్లా అధ్యక్షులు రవి ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ టైపిస్టు స్టెనోగ్రాఫర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, ప్రభుత్వ నాల్గొవ తరగతి ఉద్యోగుల జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు మద్దిలేటి, భాస్కర్ రెడ్డి, వెటర్నరీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు చందన, ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లీలావతి, బంగారి, మెడికల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు ఈశ్వరయ్య, వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ బాషాలు పాల్గొన్నారు.

ప్రజల ఆశ, ఆకాంక్షల మేరకు నడుచుకుంటాం

విశాలాంధ్ర -హెూళగుంద: ఆలూరు నియోజకవర్గం ప్రజల ఆశ ఆకాంక్షల మేరకే నడుచుకుంటామని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బి.వీరభద్ర గౌడ అన్నారు. కల్లే మాగి కొత్త రోడ్డు నిర్మాణానికి ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బి.వీరభద్ర గౌడమంగళవారం పూజ చేసి స్థానిక పెట్రోల్ బంకులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు టిడిపి అభ్యర్థులే గెలిచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ పార్టీ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులను పట్ట భద్ర ఓటర్లు విజయం కట్టబెట్టి వైసీపీ పాటికి చంపచెళ్ళుమని కొట్టారని అన్నారు. తాను నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యలు తీర్చడానికి ఎల్లప్పుడూ ముందుంటున్నానని కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో రూ.12 కోట్లలతో సీసీ, డ్రైనేజీలు నిర్మించామన్నారు. మరో ఆరు కోట్ల రూపాయలతో కొత్తగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని స్పష్టం చేశారు. కల్లేమాగి రోడ్డు నిర్మాణానికి రూ.3.60 కోట్ల మంజూరయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఎన్ని కష్టాలు ఎదురైనా రాష్ట్ర ప్రగతి ఆగదని ధీమా వ్యక్తం చేశారు. ఎండిఓ విజయ లలిత, ఏ ఈ యమునప్ప, ఎల్ఎల్‌సి డిస్ట్రిబ్యూటరీ కమిటీ1 చైర్మన్ మిక్కిలినేని శ్రీనివాస్ ప్రసాద్, టిడిపి యువ నాయకుడు బి.గిరి మల్లేష్ గౌడ్, కూటమి నాయకులు నగరడోన క్రిష్టప్ప, రాజా వంపనగౌడ, సిద్ధార్థ గౌడ పాల్గొన్నారు.

తక్షణమే కామన్ పీజీ సెట్‌ను రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: కామన్ పీజీ సెట్‌ను తక్షణమే రద్దు చేసి, పీజీ ప్రవేశ పరీక్షలను యూనివర్సిటీకిలకే అప్పజెప్పాలని, యూజీసీ ముసాయిదాను తక్షణమే ఉపసంహరించుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రవేశపెట్టే బడ్జెట్లో ఉన్నత విద్యకు అధిక నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి ఎస్. నాగార్జున, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ డిమాండ్ చేశారు. మంగళవారం ఐక్య విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో రాయలసీమ యూనివర్సిటీ వీసీ ఆచార్య వెంకట బసవరావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కామన్ పీజీ సెట్‌ను ప్రవేశపెట్టడం ద్వారా యూనివర్సిటీలలో పీజీ ప్రవేశాలు తగ్గిపోయాయన్నారు. ఈ విధానం వల్ల అనేకమంది విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కామన్ పీజీ సెట్ ప్రవేశపెట్టడం ద్వారా యూనివర్సిటీలలో వివిధ సబ్జెక్టులలో కేవలం పదిమందిలోపే విద్యార్థులు ఉండడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదా పూర్తిగా యూనివర్సిటీలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. నేటి వరకు వేసి నియామకాలను రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు ఉండేవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్లో ఉన్నత విద్యకు పూర్తిగా ద్రోహం చేశాయన్నారు. ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు ఈశ్వర్, పిడిఎస్‌యు నాయకులు అస్లాం, ఐసా నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

మహిమాన్వితుడు గంజహళ్లి బడేసాహెబ్

విశాలాంధ్ర -గోనెగండ్ల: కుల మతాలకు అతీతంగా భక్తుల గుండెల్లో మహిమాన్వితుడుగా విరాజిల్లుతున్న గంజహళ్లి బడేసాహెబ్ ఎమ్మిగనూరు నియోజక వర్గం, గోనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సద్గురు మహాత్మా బడే సాహెబ్ స్వాముల దర్గా ఎంతో ప్రసిద్ధి గాంచింది. ప్రతి ఎటా జరిగే స్వామి వారి ఉత్సవాలకు జిల్లాలోనే కాకుండా ఏపీ, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక, రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ఈ ఉరుసుకు గంజిహళ్లి గ్రామంలో ఇసుక వేస్తే రాలేదన్నాట్లు భక్తులు తరలివస్తారు. శ్రీశ్రీశ్రీ సద్గురు మహాత్మా బడేసాహెబ్ వారి 327వ ఉరుసు మహోత్సవాలు ఈ నెల 5తేది బుధవారం శ్రీవారి గంధం, 6వ తేదీ గురువారం శ్రీ వారి ఉరుసు, 7వతేది శుక్రవారం శ్రీవారి జియారత్ ఉంటుందని దర్గా పీఠాధిపతులు తెలిపారు.

స్వామి చరిత్ర: కర్నూలు ఉమ్మడి జిల్లా ఆళ్లగడ్డ తాలుకాలో పొదల కంద కూరు గ్రామానికి చెందిన బీయమ్మ, జిందేసాహెబ్‌ల కుమారుడు శ్రీశ్రీ సద్గురు మహాత్మా బడేసాహెబ్ పువ్వు పుట్టగానే పరిమిళిస్తుందన్న చందంగా బడే సాహెబ్ చిన్ననాటి నుండే ఆధ్యాత్మికను వంట పట్టించుకున్నాడు. తన మహిమలు చూపుతూ గంజిహళ్లి గ్రామానికి చేరుకున్నాడు. ఈ గ్రామంలో అనేక మహిమలు చూపడమేకాక ప్రజల కష్టాలు తీర్చి మహిమాన్వితుడిగా పేరుగాంచాడు. ఆ రోజుల్లో తాను ఉన్న చోటి నుంచే ప్రముఖ పుణ్య క్షేత్రాలను భక్తులకు చూపించే వారిని.ఎన్నో మహిమలు చూపించి భక్తులను మైమరిపించే వారిని 1894 సంవత్సరంలో స్వామివారు జీవ సమాధి అయ్యారు. నాటి నుండి స్వామి వారి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తారు.

ఇక్కడ పాలు అమ్మరు కొందరు: గంజహళ్లి గ్రామంలో బడే సాహెబ్ స్వామి ఆజ్ఞ ప్రకారం పాలు అమ్మరు, కొనరు. అంతేగాకుండా, గ్రామ శివారులో ఆవును, వధించరు. ఆవును వధిస్తే వారికి కుష్టువ్యాధి రావడమేగాక, వారి కుటుంబం అంతరించిపోతుందని తరాలుగా వస్తున్న ఆచారం.

ప్రతి గురువారం అన్నదానం: ఇక్కడకి వచ్చే వందలాది భక్తులకు ప్రతి గురువారం అన్నదానం కార్యక్రమం చేపడుతారు. ప్రతి అమావాస్య రోజున భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తారు.

ప్రత్యేక ఏర్పాట్లు : ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే ఉరుసును పురస్కరించుకుని దర్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీటి వసతి చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తారు. దర్గాను రంగులతో అందంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో భక్తుల కోసం ప్రత్యేక బస్సులను నడుపుతుంది. గోనెగండ్ల పోలీసులు ఉరుసును పురస్కరించుకుని గట్టి బందోబస్తు నిర్వహించి ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవటంతో పాటు ఉరుసు వచ్చే మహామహులకు, నాయకులకు దర్గాను సందర్శించుకుని పూజలు చేసుకునేందుకు వచ్చే భక్తులకు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

కూలీ బిడ్డ ఎస్ఐ మారెప్పకు అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర - నందవరం : బతుకుతెరువుకు వేరే ఊరికి వెళ్లి జీవనం చేస్తున్న అరేకంటి శ్యామరావు, సువర్ణమ్మల కుమారుడు మారెప్ప అలియాస్ సొలొమోను ఎస్సైగా ఎంపిక కావడంతో మిట్ట సోమాపురం గ్రామంలో అభినందనలు వెలువెత్తాయి. దాదాపు 20ఏళ్ళ సర్పంచిగా సేవలను అందిచిన కీ.శే.ఆరెకంటి మారెప్ప మనువడు మారెప్ప అలియాస్ సొలొమోను మొదటి ప్రయత్నంలో 2023 సంవత్సరంలో సివిల్ ఎస్ఐగా సెలెక్ట్ అయి, 2024-2025 బ్యాచ్ సంత్సరంలో సివిల్ ఎస్ఐగా అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కళాశాల యందు శిక్షణ పూర్తి చేసుకొని చిత్తూరు జిల్లా కు అపాయింట్ మెంట్ కావడం జరిగింది. ఎస్ఐ మారెప్ప మాట్లాడుతూ నాయొక్క విజయం వెనుక నా తల్లిదండ్రులతో పాటు అన్ని విషయాలలో నన్ను గైడ్ చేస్తూ ఎప్పటికప్పుడు నాకు సలహాలు, సూచనలు ఇస్తూ నన్ను ఎంతగానో ఆర్థికంగాను, మానసికంగాను ధైర్య పరుస్తూ ముందుకు నడిపించిన మా నాన్న, అక్క, మేనత్త అయిన రోజమ్మ, ఎస్ఐ హనుమంతుకు రుణ పడి ఉంటానని, కష్టపడి బాగా చదవాలని చెప్పి నన్ను ప్రోత్సహించిన లెక్చరర్ ఎర్రన్న, మిట్టసోమాపురం గ్రామ ప్రజలకు, నాకు సహకరించిన నా స్నేహితులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. మిట్టసోమపురం గ్రామానికి, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.

బీసీవై సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: విజయవాడ నగరంలో ఈనెల 6న బీసీవై పార్టీ యువత బలోపేతానికి నిర్వహించే సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీవై పార్టీ కర్నూలు జిల్లా పార్లమెంటు ఇంచార్జ్ వాల్మీకి అర్జున్ తెలిపారు. మంగళవారం అయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు నూతన కమిటీలను ఏర్పాటు చేసే దిశలో జరుగు సమావేశం నుంచి బీసీవై పార్టీ అడుగులు వేయడం జరుగుతుందన్నారు. బీసీవై పార్టీ బీసీలను ముఖ్యమంత్రి చేయడమే నెలకొల్పుకోవడం జరిగిందన్నారు. గొప్ప సంకల్పంతో బీసీవై పార్టీ వ్యవస్థాపకుడు బోడె రామచంద్ర యాదవ్ బిసివై పార్టీని స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు. బీసీల యువకులు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రాజకీయ నాయకులుగా ఎదగాలన్నదే ఆకాంక్ష అన్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ కాలనీ ఎన్హైచ్ 16 సర్వీస్ రోడ్డు నందు సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

విజయవాడకు భారీగా తరలిరావాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఈనెల ఆరవ తేదీన విజయవాడలో తలపెట్టిన కార్యక్రమానికి భారీగా తరలిరావాలని అన్నారు. ఆశాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ డివిజన్ నాయకులు మోహన్ డిమాండ్ చేశారు. మంగళ వారం ఆశా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి శైలజ, లక్ష్మీకాంతమ్మల సమక్షంలో ఆశా డే నిర్వహించి వారికి మద్దతుగా నిలిచి మాట్లాడారు. ఆశా లకు కనీస వేతనం నెలకు 26 వేలు, బీమా వగైరా హక్కులను అడగ్గా కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలల అవుతున్న అతిగతి లేదన్నారు. కనీసం బడ్జెట్‌లో కేటాయించకుండా నిర్లక్ష్య ధోరణికి ఈ నెల 6 న విజయవాడ కు భారీగా కదలి రావాలని పిలుపునిచ్చారు.అనంతరం మెడికల్ ఆఫీసర్‌కు వారు వినతి పత్రం అందజేశారు.

ఆగవేళి గ్రామంలో పెద్ద దేవర మహోత్సవాలు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: మండల పరిధిలోని ఆగవేళి గ్రామంలో రెండు రోజులపాటు పెద్ద దేవర మహోత్సవాలు జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం 7 గంటల నుండి గ్రామ దేవతలైన కర్రెమ్మ, మారెమ్మ, పెద్దమ్మ, సుంకులమ్మ, రాములమ్మ దేవతలకు భక్తులు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. గ్రామం పొలిమేర చుట్టూ రాత్రి వేళలో పొలికేక, గొర్రె పిల్లల బలి మహోత్సవ కార్యక్రమానికి సిద్ధపాటు చేస్తున్నారన్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి అమ్మవార్లకు ప్రతి ఇంటి నుండి బోనాల సమర్పణ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. గ్రామంలో పెద్ద దేవర సందర్భంగా ఎంతో సందడి నెలకొందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. గతంలో చాలా సంవత్సరాల కిందట పెద్ద దేవర జరిగినట్లు వారు తెలిపారు. ఇప్పుడైతే అందరం కలిసికట్టుగా దగ్గరుండి పెద్ద దేవర కార్యక్రమాలను జరిగిస్తున్నామన్నారు. గ్రామానికి శాంతి కలగాలని పెద్దదేవరా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. గ్రామంలో భక్తులతో ప్రజలతో సందడి నెలకొంది గ్రామ ప్రజలు, సమస్త బంధుమిత్రులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద దేవర మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. క్రిష్ణగిరి పోలీసు సిబ్బందని తమ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు కోరారు.

అందరి కృషి ఫలితమే క్లస్టర్ యూనివర్సిటీ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: అందరి కృషి ఫలితమే క్లస్టర్ యూనివర్సిటీ అభివృద్ధి అని వీసి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. మంగళవారం వీసీ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ అభివృద్ధిలో మొదటి యూనివర్సిటీగా తాను భాగస్వామి కావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తానన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలోనే కాక దేశంలోనే ఒక ప్రముఖ విశ్వ విద్యాలయంగా భవిష్యత్తులో వెలుగొందుతుందని, ఇక్కడ చదివిన ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ డిగ్రీ కాలేజీల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ బి.ఆర్. ప్రసాద్ రెడ్డి, డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ దేవికారాణి, అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమకు మత్స్యకార భరోసా అందించాలి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : కూటమి ప్రభుత్వం ప్రాంతీయ వైశమ్యాలు వదిలిపెట్టి రాయలసీమ జిల్లాలకు మత్స్యకార భరోసా అందించాలని జాతీయ మత్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బెస్త గ్యాస్ శ్రీనివాసులు కోరారు. మంగళవారం స్థానిక బీ క్యాంపు పూలే భవన్లో జిల్లా ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ బెస్త శ్రీనివాస్ మాట్లాడుతూ చెరువులు, కుంటలలో నీటి వసతి లేక మరోవైపు వున్నవాటిలో పూడిక తీయక ఎండి పోవడంతో మత్స్యకారులు బ్రతుకుతెరువు కోసం వేరే ప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ జిల్లాల కూడా మత్స్యకార భరోసా ఇవ్వాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలు, రిజర్వాయర్ నుంచి వచ్చే మత్స్య సంపదను కర్నూలు పట్టణంలో అమ్ముకోవటానికి ఇబ్బందిగా ఉందని, కర్నూలు ఉమ్మడి జిల్లాలోని చెరువులు కుంటలు రిజర్వాయర్లలో సేకరించిన మత్స్య సంపదను అమ్ముకోవడానికి నెల్లూరు మోదరన్ చేపల మార్కెట్ తరహాలో కర్నూలు పట్టణంలో కూడ మోడ్రన్ చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మత్స్యకారుల పిల్లలు విద్య పరంగా వెనుకబడి ఉండటంతో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి జిల్లాకు గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి విద్యాపరంగా ప్రోత్సహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి మున్సిపాలిటీలో కూడా మత్స్యకారులు చేపల అమ్ముకోవడానికి మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ షాపుల్లో చేపలు అమ్ముకోవడానికి షాపులు కూడా కేటాయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎద్దుల వెంకటేష్, వివాహ పరిచయ వేదిక అధ్యక్షులు రాధాకృష్ణ, పరమేష్, గోపాల్ రాజు, తెలుగు కన్నా, శ్యామ్, బెస్త సత్యనారాయణ, బెస్త కులసంఘం నాయకులు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ విజేతగా గోనెగండ్ల జట్టు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ పంచాయతీ మజరా గ్రామమైన బాపురంలో వెలసిన శ్రీ గంగాదేవి రథోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ విజేతగా గోనెగండ్ల జట్టు నిలిచింది. రన్నప్ గా బాపురం ఏ జట్టు నిలిచింది. మూడు, నాలుగు స్థానాల్లో అలసందు గుత్తి, బాపురం బీ జట్లు నిలిచాయి. మంగళవారం గోనెగండ్ల, బాపురం ఏ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హెరాహెరీగా జరిగింది. బాపురం ఏ జట్టుపై గోనెగండ్ల జట్టు విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఆతిథ్య బాపురం ఏ జట్టు రన్నప్‌తో సరిపెట్టుకుంది. కబడ్డీ టోర్నమెంట్ విజేతగా నిలిచిన గోనెగండ్ల జట్టుకు మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి తరపున ఆయన సోదరుడు టీడీపీ యువనేత రామకృష్ణా రెడ్డి, టీడీపీ అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న రూ.20,016 నగదును అందజేశారు. రన్నప్ గా నిలిచిన బాపురం ఏ జట్టుకు శ్రీ గంగాదేవి భక్తులు రూ.15,016 నగదును, మూడో స్థానంలో నిలిచిన అలసందు గుత్తి జట్టుకు టీడీపీ సీనియర్ నాయకులు సిద్ధప్ప గౌడ్ రూ.10,016 నగదును అందజేశారు. నాల్గవ స్థానంలో నిలిచిన బాపురం బీ జట్టుకు గ్రామ సర్పంచ్ మాల బసమ్మ తరపున తనయుడు మాల శివ రూ.5,016 నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఎం హనుమంతు, టీడీపీ నాయకులు వీరేశ్ గౌడ్, హనుమంతు, నరసింహులు, చంద్ర, నరసప్ప, నారాయణ, నాగేష్, గణేష్, మహదేవ, హనుమంత రెడ్డి, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15న జరిగే రైతు సదస్సులు జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - నందవరం : మార్చి 15న కర్నూలు జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపాన్న గౌడ్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని మార్చి ఒకటో తేదీ నుండి 11వ తేదీ వరకు గ్రామాలల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 15, 16, 17 తేదీలలో ఏఐకేఎస్ జాతీయ మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు, అందుకు కర్నూలులో మార్చి 15 రైతు సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే వ్యవసాయం సంక్షోభంలో పడి రైతుల పండించిన వంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల భారం పెరిగి, ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఏమాత్రం ఆదుకోకుండా విఫలం చెందారన్నారు. జాతీయ మహాసభల సందర్భంగా రైతులందరిని చైతన్యం చేసి రైతాంగ సమస్యల కోసం పోరాటాలు చేసే విధంగా ఉత్తేజపరచి భవిష్యత్తులో బలమైన రైతు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గాలెప్ప, పంపయ్య, రామన్న, సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, రైతు సంఘం నాయకులు శాంతన్న, ముని, మన్సూర్ రైతులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలల పని వేళలు మార్పు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రంజాన్ మాసంలో రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలలకు పని వేళల మార్పు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం గత నెలాఖరులోనే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఈ నెల 3 తేదీ నుంచి 30 తేదీ వరకు ఉర్దూ విద్యాబోధన పాఠశాలల పని వేళలను మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, తదితర సంస్థల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మార్పు చేశామన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, ఉర్దూ మీడియం సమాంతర విభాగం, ఉర్దూ మీడియం డైట్ కళాశాలలకు పనివేళల్ల మార్పు వర్తిస్తుందని తెలిపారు.

ఎగువలో అంకురార్పణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో మంగళవారం సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధాన అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విశ్వక్సేనుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఆలయం వెలుపల ఉన్న మండపం వద్దకు విశ్వక్సేనుని ఊరేగింపుగా తీసుకొని వచ్చి మండపంలో ఆసీనులను చేశారు. అనంతరం అర్చకులు ఎదురుగా ఉన్న విశ్వక్సేనుని కొలిచి హారతి అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మహాసంకల్పం,శుద్ధ పుణ్యాహవాచన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం మండపంలోని మట్టిని సేకరించి ఆలయ అర్చకులు వేదపండితులు పాలికలతో నవధాన్యములు కలిపి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు మాట్లాడుతూ నవ ధాన్య విత్తనాలను నవగ్రహాలు ఎవరికీ ఇబ్బంది కలిగిస్తుందో మనుషలకు భగవంతునికి కూడా ఇలాంటి చెరుపు లేకుండా అంతా క్షేమంగా జరిగేలా పెరిగి, ఎలా పెద్ద దవుతుందో అదేవిధంగా మొదలుపెట్టిన పని సజావుగా సాగేందుకు అంకురార్పణ చేస్తామన్నారు. తీసుకున్న పుట్టమన్ను వరాహస్వామికి ఆవాహన చేసి ఈ పుట్టమన్ను తీసుకొని వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మురళీధరన్ తదితరులు పాల్గొన్నారు.

రమణీయంగా శ్రీ గంగాభవానిదేవి రథోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని బాపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ గంగాభవాని దేవి రథోత్సవం శ్రీశ్రీశ్రీ సద్గురు ఉచ్చుబుడ్డప్ప తాత, శ్రీశ్రీశ్రీ మల్లప్పతాత కృపా ఆశీర్వాదములతో పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ ఆధ్వర్యంలో స్వస్తి శ్రీ శుభ కృత్ నామ సంవత్సరం పాల్గుణ మాసం పంచమి రోజున మంగళవారం సాయంత్రం 6 గంటలకు అశేష భక్తవాహిణి నడుమ రమణీయంగా కన్నుల పండుగగా జరిగింది. శ్రీ గంగాదేవికి ఉదయం 8 నుంచి 9 గంటల వరకు శ్రీ మహా గణపతి పూజ, శ్రీ గంగపూజ, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ గణరాధన పూజా కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ కుంభతీర్థం, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీ బసలింగమ్మ అమృత ఆశీర్వాదంతో రథోత్సవం, నందికోళ సేవ అట్టహాసంగా జరిగింది. అమ్మవారి రథానికి కర్ణాటకలోనికి అమినిగడ్డ, పోతనహళ్లు తదితరులు ప్రాంతాల నుండి గజమాలలను ఊరేగింపుగా తెచ్చి పుష్పాలంకరణ చేశారు. ఉప్పరి ఈరన్న ఇంటి నుండి పూర్ణకుంభం గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గంగాదేవి ఆలయం నుండి పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ ఊరేగింపుగా వెళ్లి సుందరంగా అలంకరించిన రథం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథోత్సవం అశేష భక్తవాహిణి నడుమ వైభవంగా సాగింది.

శ్రీ గంగాదేవికి పలువురు ప్రత్యేక పూజలు: బాపురం శ్రీ గంగాదేవి రథోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మాల బసమ్మ, వైస్ ఎంపీపీ ముత్తమ్మ, ఎంపీటీసీ బడెమ్మ, టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు ఈరన్న, టీడీపీ సీనియర్ నాయకులు సిద్ధప్ప గౌడ్, టీడీపీ టౌన్ అధ్యక్షులు వీరేష్ గౌడ్ శ్రీ గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించి ఆశీస్సులు పొందారు. అలాగే వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప శ్రీ గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు హనుమంతరెడ్డి, సీపీఎం హనుమంతు, కామవరం బసిరెడ్డి, నర్సిరెడ్డిగారి హనుమంతరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు రవీంద్ర, సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ, ఉపాధ్యక్షులు చంద్ర, టీడీపీ నాయకులు ఏక హనుమంతు, నరసింహులు, నాగప్ప, నరసప్ప, శివ, చంద్రశేఖర్, వైసీపీ నాయకులు కడబూరి, చౌళ లక్ష్మన్న, తెలుగు చిన్న వీరేష్, పెద్ద వీరేష్, బొడ్డన్న, బ్రహ్మయ్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వంద రూపాయలకే మటన్ హలీం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వంద రూపాయలకే నాణ్యమయిన మటన్ హలీం అందిస్తున్నామని ఎన్టీఆర్ షాపింగ్ కాంప్లెక్స్-1 కబాబ్ నిర్వాహకులు ఫయాజ్ పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు-1 కబాబ్ నిర్వాహకులు ఫయాజ్ మాట్లాడుతూ నాణ్యమైన మటన్‌తో తయారుచేసిన హలీంను పేద, మధ్యతరగతి ప్రజలు కూడా తినాలనే సద్దుదేశంతో వంద రూపాయలకే అందిస్తున్నామని ఫయాజ్ తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ముస్లిం సోదరులకు ఇది ఎంతో బలవర్ధకమైన ఆహారమని అన్నారు. నంద్యాల పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు మటన్ హలీమ్‌ను తిని అశ్వాదించాలని ఆయన కోరారు. నాణ్యమైన మటన్‌తో పాటు స్వచ్ఛమైన నెయ్యితో ఈ హలీం తయారు చేయడం జరుగుతుందని, తామే సొంతంగా గత పది సంవత్సరాలుగా ఈ మటన్ హలీంను తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముస్లిం సోదరులతో పాటు పట్టణ ప్రజలు ఒకసారి హలీంను సందర్శించి, రుచి చూడాలని ఆయన కోరారు.

ప్రతి రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : పొలము ఉన్న ప్రతి రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సంచాలకులు రైతులకు తెలిపారు. మంగళవారం మండలంలోని ఎర్రగూడూరు, ఇస్కాల గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పణీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయులు పాల్గొన్నారు. ముందుగా కంది పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గా చరణ్, గ్రామ వ్యవసాయ సహాయకులు సాజిద్ బాష, గోవర్ధన్ ఆచారి, రైతులు పాల్గొనడం జరిగింది.

ప్రథమ బహుమతి సాధించిన మాస్టర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈ నెల ఒకటి, రెండు తేదీలలో విశాఖపట్నం నగర పరిధి లోని పెద్ద గంట్యాడ ఏరియాలో జరిగిన బెంచ్ ప్రెస్ ఏడవ రాష్ట్ర స్థాయి పోటీలలో మాస్టర్ స్కూల్ విద్యార్థి జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి, గోల్డ్ మెడల్ పొందడం జరిగిందని, రాష్ట్రస్థాయి నాలుగవ డెడ్లిఫ్ట్ పోటీలలో మూడవ బహుమతి పొంది బ్రంజ్ మెడల్ అందుకున్నారని మాస్టర్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో హలీమా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పలు జిల్లాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరు కావడం జరిగిందని, మొట్టమొదటిసారి పాల్గొన్న మా విద్యార్థి ఒకేసారి రెండు బహుమతులు గెలుచుకోవడం చాలా ఆనందకరమని తెలిపారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - చాగలమర్రి: పంటల సాగులో అధిక దిగుబడులు పొందాలంటే నాణ్యమైన విత్తనాలతోపాటు మేలైన యాజమాన్య పద్ధతులు, సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ తెలిపారు. మండలంలోని పెద్దవంగలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వరి, సజ్జ పంటలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. తదుపరి హరిక్రిష్ణ అను రైతు ప్రకృతి వ్యవసాయ పద్దతులను తను పాటించు సాగు పద్ధతులు,అనుభవాలను రైతులతో పంచుకున్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్కూల్‌లో ఊబకాయం దినోత్సవం

విశాలాంధ్ర - నందికొట్కూరు: మిడుతూరు మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ హైస్కూల్ నందు పాఠశాల ప్రిన్సిపల్ శివ కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఊబకాయం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. తిరుపతి శిశురోగ నిపుణుడు, ఎంఈఓ శ్రీనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.తిరుపతి ఊబకాయం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించి, పిల్లలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సరైన ఆహారం, వ్యాయామం, క్రమశిక్షణ ఎంత ముఖ్యమో వివరిం చారు. ఇంటి భోజనం ముద్దు బయట భోజనం వద్దన్నారు. మూర్తుజావలి, చంద్ర, ఇతర ఉపాధ్యాయ వర్గం పాల్గొన్నారు.

నాటు సారా బెల్లం ఊట ధ్వంసం..

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధ్వర్యములో వారి సిబ్బంధితో కలిసి ఆత్మకూర్ మండల పరిధిలో సిద్దపల్లె గ్రామం శివారులోని అటవీ ప్రాంతములో నాటు సారా కి సిద్ధమ్ చేసిన మొత్తం 700 వందల లీటర్ల బెల్లం ఊటను, ధ్వంసము చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. తదుపరి నాగలూటి గూడెం నందు నవోదయం 2.0 భాగంగా నాటు సారా సేవించడం వలన ఆరోగ్యముపై కలిగే దుష్ప్రభావాలు, సారా నిర్మూలన గురించి అవగాహన కల్పించారు. నాటు సారా అమ్మే నలుగురు పాత ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయడము జరిగింద న్నారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారీ, అమ్మకాలకు పాల్పడినట్లయితే సమాచారం ఇవ్వాలన్నారు.